# బంధుప్రేమ

ఏలూరు పెళ్ళిలో—ఆ వుదయం తొమ్మిది గంటలవేళ...

తాము మగ పెళ్ళివారికి సంబంధించిన వాళ్ళవటంవల్ల—విడిదిలో ప్రత్యేకగదిలో మంచంమీద ధర్మారాయుడు కూర్చుని భార్య లలితతో జరిగిపోయిన పెళ్ళిగొడవలు తమాషాగా ముచ్చటించుతూంటే ఒక నలభై అయిదు సంవత్సరాల ముత్తయిదువ "ఏరోయ్ ధర్మారాయుడూ! జ్ఞాపకం వున్నానా"—అంటూ మందహాసంతో ఆ గదిలో ప్రవేశించింది.

ఆవిడను చూడటంతోటే, ధర్మారాయుడు కూర్చున్న పెట్టెమీంచి గౌరవంగా లేచి, ఆప్యాయతతో: "రా...రాధమ్మ పెద్దమ్మా! నిన్ను చాలాకాలానికి చూశాను...అంతా కులాసా...? ఇలా కూర్చో"—అంటూ ఆహ్వానించాడు.

ఎవరో అపరిచితవ్యక్తిని భర్త అలా ఆహ్వానించటం పడుచు భార్య లలితకు—పచ్చి మిరపకాయ కరకర నమిలినప్పుడుంటే అటువంటి బాధ కలిగినా...విధిలేక చాప మీంచి లేచి నిల్చుని ఆవిడవైపు చుర, చుర చూస్తూ వూరుకుంది.

రాధమ్మగారు—ఆ దంపతులతో పెద్ద పరిచయం, సంబంధం వున్న వ్యక్తిలాగ, ఆ పెట్టెమీద కూర్చుని ముసిముసి నవ్వుతూ, లలితవంక చూస్తూ ధర్మారాయుడితో: "మీ ఆవిడ కాదూ? పెళ్ళికి వద్దామనుకొన్నా రాలేకపోయాను. ఎక్కడ హైదరాబాదు...ఎక్కడ అమలాపురం? ప్రయాణం అంటే మాటలా? అడుగు అడుగుకూ డబ్బు కావాలి...అందులో పిల్లలతోటి...ఇప్పుడయినా ఏదో"—అని, లలితను

"ఇంతకీ కోడలుపిల్లా! నీ పేరేమిటమ్మా?"—అని అడిగింది.

లలిత—చిటుగ్గా సమాధానం యివ్వకుండా వూరుకొంది! వేష, భాషలనుబట్టి, బీదరికాన్ని గుర్తుకు తెస్తున్న, ఆవిడకు 'మనం సమాధానం యివ్వటం యేమిటని', లలిత భావించి వుండవచ్చు. అయితే: "నిన్నే! పేరడుగుతూంది. మా పెద్దమ్మ..." అని ధర్మారాయుడు కటింపటంతోటే తన పేరు విసురుగా చెప్పింది లలిత! "నీ పెళ్ళా

నికి కొంచెం కోపం యెక్కువేనోయ్!"... రాధమ్మగారు తిరిగి నవ్వింది ఆ మాటకు లలిత ఆవిడ వయిపు కోపంతో చూసింది.

"ఆ...యింతకీ యింకా పిల్లలు?..."

"లేరు పెద్దమ్మా!"—సిగ్గుపడుతూ అన్నాడు ధర్మారాయుడు.

"అదేమిట్రా!—ఈపాటికి నలుగురు బిడ్డల తండ్రివవవలసింది"...రాధమ్మగారు.. ఆ భార్యాభర్తలకేసి విచిత్రంగా చూసింది.

"మాయదారి పిల్లలు! కనటంతోటే సరిపోయిందా? మేత పెట్టద్దూ?..." లలిత విసురుగా—చెప్పి పొడిచే ధోరణిలో అన్న యీ మాటలు రాధమ్మగారర్థం చేసుకుంది! ఆమె అన్న మాటలు తనపట్లేయని గ్రహించింది కూడా!

ఆవిడ తమాషాగా లలితవైపు చూసి అంది: "ఒరేయ్! ధర్మారాయుడూ! మా కోడలపిల్ల దూరదృష్టికలది ... అందువల్లే యింత వరకూ మీకు పిల్లలు కలగలేదు" – అని.

## శివరామ

అత పెద్దమ్మతో లలిత ప్రవర్తించిన విధం, ధర్మారాయుడికి నచ్చలేదు. అతను భార్యవైపు అదోవిధంగా చూశాడు. కాని రాధమ్మగారే అతడి దృష్టిని గమనించి మాట మార్చింది: "ఊఁ...ఏదో ఇంతదూరం పని కట్టుకువచ్చాంగనుక – అమ్మా, నాన్నా ఇక్కడికి వస్తారని ... చూద్దామనీ భావించాను. కాని నా దురదృష్టంకొద్దీ వాళ్లు రాలేదు.

"పోని ఓమారు వెళ్ళి – నాలుగు రోజులుండిపోకూడదూ పెద్దమ్మా...మన వూరు చూసి పదిహేను సంవత్సరాలైంది కదా! అక్కడ మనవాళ్ళంతా నిన్ను చూసి బ్రహ్మానందపడతారు..." ధర్మారాయుడు ఆపేక్షతో ఈ మాటలన్నా అతడి మాటలు యథార్థం! అతడితల్లీ, రాధమ్మగారూ అప్పచెల్లెళ్ళ బిడ్డలు. ఇద్దరి అత్తవారిదీ ఆవూరే! అయితే – దీర్ఘకాలం క్రితం – రాధమ్మగారి తల్లితండ్రులూ: ఇటు భర్తా అనుకోకుండా ఓ వ్యాపారంలో దెబ్బతిని తినడానికి తిండిలేని పరిస్థితిలో పిల్లాజెల్లాతో పాటలు చేతపట్టుకొని హైదరాబాద్ వెళ్ళిపోయారు! అక్కడ వాళ్ళు పదిహేను సంవత్సరాలనుంచి యేవో వ్యాపారాలు చేసుకుంటూ వుంటున్నా పుట్టి పెరిగిన వూరిమీదా...బంధువులమీదా అభిమానం పోకుండా పోతుందా? అందులోనూ రాధమ్మగారు ఇప్పుడు పన్నెండుమంది పిల్లలకు తల్లి అయినా ఒకప్పుడు ధర్మారాయుణ్ని పెంచి పెద్ద చేసిందావిడే! కన్నతల్లి అంటూ వున్నా, ధర్మారాయుడు...ఆవిడ చేతితో పెట్టిన అన్నం చాలాసార్లు తిన్నాడు. ఆవిడ వేసిన పక్కమీదే చాలాసార్లు పడుకున్నాడు. అటువంటప్పుడు ఆవిడను మక్కువతో పలకరించటం ఎందుకు ధర్మంగా కాదూ?"

ఎంత క్షేమవున్నా, ఎంతదూరాన వున్నా, వచ్చిపోతూంటేనే కదా బంధుత్వాలు. ఏమిటో పెరిగిన వూరుమీదా, పెంచినపిల్లల మీదా మమకారం పొమ్మంటే పోతుందా నాయనా? అయినా అక్కడ ముసలాయన్ని వదిలేసివచ్చాను. ఆయనచేతికి ఆసరా యెవరు?...నాతో పిల్లలంతా బయలుదేరి వచ్చేశారు కదా...అక్కడికు వెళ్ళి నాలుగు రోజు లుండటం ఎలాగా జరగదు కానీ..."

"అయితే అసలు మనవూరు వెళ్ళే లేదన్నమాట ... మ్చ్ ... ఇంతకీ నువ్వు చెప్పేదేమిటి పెద్దమ్మా?"

"మీరు రాజమండ్రం ఎప్పుడువెళతారు?" రాధమ్మగారి యీ ప్రశ్నకు ఓగా లలిత ఆవిడకేసి చూసింది. ఆ మధ్యాహ్నం పంటి గంట బండికి వెడదామనుకుంటున్నట్లుగా చెప్పాడు ధర్మారాయుడు.

"ఇక్కడ లక్ష్మీనారాయణ గారూ వాళ్ళూ మావారికి దగ్గరబంధువులు! ఒక్క రెండురోజులు వాళ్ళయింటిలో వుండమని బలవంతం చేస్తున్నారు. అయినా...ఓ పూటయినా, వుండి రమ్మని చెప్పాగా. ఈ వేళ బుధవారమా...రేపూ, ఎల్లుండీ వాళ్ళయింట్లో వుండి ఆదివారం సాయంకాలం బండీ ఎక్కుదామనుకుంటున్నా."

"ఇంకా ఇవి, ఆదివారాలు మిగిలాయిగా!"—ధర్మారాయుడు తమాషాగా నవ్వాడు!

"ఆ...మిగిలాయి! అయితే ఆ రెండు రోజుల్లోనూ అమలాపురం వెళ్ళి మనవాళ్ళను చూసిరావటం యేలా జరుగుతుంది చెప్పు?... అందువల్ల ఓ పని చేదామనుకుంటున్నాను."

"ఏమిటది పెద్దమ్మా అది?"—ధర్మారాయుడు ఆత్రంగా రాధమ్మగారికేసి చూశాడు. ఒక మూల జరుగుతున్న సంభాషణకు పడుచు భార్య లలితకు వొళ్లు మండిపోతూంటే—బ్రహ్మాండంమీద కోపాన్ని అణుచుకుంటూ వాళ్ళవయిపు చురచుర చూస్తోంది.

"నీ పెళ్ళికి కొంతాంతరాలచేత రాలేకపోయినా – నిన్ను యీ చేతులతో పెంచి,

పెద్దచేసిన మమకారం యెక్కడికి పోతుందిరా నాయనా?"

"అవును పెద్దమ్మా!"—ధర్మారాయుడు ప్రేమగా రాధమ్మగారికేసి తిరిగి చూశారు. ఆవిడ మాటలు యథార్థమేగదా!

"అందుకని...ఇంకా వుండటానికి వీలున్న ఆ రెండు రోజులూ మీ యింట కాలక్షేపం చేదాం అనుకుంటున్నాను. అంటే-శనివారం పొద్దుట బండికి మీవూరు వచ్చి—ఆదివారం వాడికి మేం వెళ్ళి పోతాం. ఆ మాటలు వినటం తర్వాయిగా ధర్మారాయుడి ముఖం వికసించింది. అతి ఆనందంతో: "చాలా సంతోషంగా వుంది పెద్దమ్మా! తప్పకుండా అలా చెయ్యి; నన్ను పెంచి, పెద్దచేసి నా అభివృద్ధికి అనేకవిధాల తోడ్పడ్డ నువ్వు నా యింట...మీ పిల్లలతో రెండు రోజులు మసలటం కంటె నాకు కావలసిందేముంది?-తప్పకుండా రా సుమా"...అంటూ, అప్పటికప్పుడే తీపి తలపులు యేర్పాటు చేసుకుంటూ కాగితం మీద వ్రాసి, తన నివాసం చిరునామా ఆవిడకిచ్చాడు. అతడీలా అంటూంటే లలిత ముఖం ముడుచుకుపోయింది. అయితే రాధమ్మగారు దాన్ని గుర్తించకుండా: "నా కొడుకూ, కోడలూ, కాపురం చేస్తూంటే—చూడకుండా వెళ్ళటానికి నా మనస్సు యేలా వొప్పుకుంటుంది నాయనా? తప్పకుండా వస్తా...మీ పెద్దమ్మకు యేమేమి ముట్టచెబుతావో...అన్నీ సిద్ధంగావుంచు; వస్తానే లలితా"—అంటూ అక్కడనుంచి నవ్వుతూ నిష్క్రమించింది.

ఆవిడ ఆలా నిష్క్రమించటం తర్వాయిగా, ఉబికివస్తున్న కోపాన్ని—ఒక్కసారి లలిత: "ఆవిడ మన గుమ్మం యెక్కడానికి వీల్లేదు"—అని వెలిబుచ్చేసింది! కాని ధర్మారాయుడు: "ముందు నోరుముయ్యి"—అని విసురుగా అనటంతోటే—"అనువు కాని చోట అధికుల మనరాదు"—అనే ధోరణిలో లలిత అప్పటికి నోరు మూసుకు వూరుకుంది.

ఆ మర్నాటి రాత్రి...ఎనిమిదిగంటల వేళ...

రాజమండ్రంలో, ఆర్యాపురంలో ధర్మారాయుడు—తన నివాసగృహంలో భోజనం కానిస్తున్నాడు. లలిత—అతడికి కావలసిన ఆధరువులు జాగ్రత్తగా వడ్డిస్తూ, మధ్య మధ్య-ఏదో చెప్పే ధోరణిలో అతడికేసి చూస్తోంది. పదార్థాలు రుచిగా కుదరటం వల్ల, హాయిగా తింటూ "అమ్మగారు ఆధరువుల్లో యీ పూట అమృతవర్షం కురిపించి పారేశారే"-అన్నాడు ధర్మారాయుడు; పెళ్ళినుంచి వచ్చాక-ఆ దంపతులు తీరుబడిగా మాట్లాడుకొన్నదే లేదు!

"అయ్యగారి కిష్టమయితే అన్నీ అమృతమయమవుతాయ్!..." లలిత భర్త కేసి కొంటెగా చూసింది.

"అలాగా!"—ధర్మారాయుడు నవ్వాడు!

"ఏమైనా యీ ధోరణి నాకు నచ్చటం లేదు"—లలిత డొంకతిరుగుడుగా తన వుద్దేశాన్ని చెప్పబోయింది.

ధర్మారాయుడు భోజనం చేయటం మాని ఆమెకేసి చూస్తూ: "అంటే" అన్నాడు.

"తేరగా వస్తే...తినటానికి "మీవాళ్ళూ" "మావాళ్ళూ" చాలామంది వస్తుంటారు."

"అయితే—"

"మీకా రాధమ్మగారు చుట్టమయితే అవవచ్చు; మిమ్మల్నావిడ పెంచి పెద్దచేసే వాళ్ళేం! ఆవిడ ఆ కుచేల సంతానంతో-మన యింటికివచ్చి తిష్ఠవేయటం నాకిష్టం లేదు."

"రెండురోజుల భాగ్యానికి నువ్వింత కంగారు పడతావేమిటే?..."


ధర్మారాయుడు సదుద్దేశంతో యేమిటో చెప్పబోయాడు. కానీ—క్రితందినం "అనువు కానిచోట అధికులమనరాదు"నే దృష్టిలో వూరుకొన్న లలిత—యిప్పుడు తాపట్టిన కుందేటికి మూడేకాళ్ళనే ధోరణిలో అనేసింది "ఈ బంధుత్వాలు...యీమాత్రంగా వుంటేచాలు ... అందువల్ల రెండురోజులు కాదు. రెండు నిముషాలకాలమయినా...వాళ్ళు మన యింటికి వచ్చి వుండటానికి వీల్లేదు...తెలిసిందా"—అని.

ధర్మారాయుడు నిజంగా నిర్ఘాంతపోయాడు! తినవలసిన అన్నంముద్ద ఆలా అతడి చేతిలో వుండిపోయింది! పదిహేను సంవత్సరాలకు కళ్ళబడ్డ పెద్దమ్మకు—తనమీద యెంత ప్రేమ వున్నదీ అతడికి తెలుసు. ఈనాటికి అతడు ప్రయోజకుడై యేదో వుద్యోగం చేసుకుంటూంటే-పెంచి, పెద్దచేసిన పెద్దమ్మమీదా, ఆమె సంతానంమీదా—ఆమాత్రం అనురాగం చూపటం ధర్మం కాదూ? ఆవిడ తనకు తాను...రెండు రోజులు వచ్చి 'మీ యింట వుంటానంటే' అతడు కాదనగలడా? అదిగాక అనటమే అతడికి బ్రహ్మానందమయిందే! ఓ వంద రూపాయలు ఖర్చయితే అయింది, పెద్దమ్మకూ, పిల్లలకూ కొత్తబట్టలు కొనియిద్దామని అమాయకంగా అతడనుకొన్నాడే! కాని అతడి భార్యలో పెంకితనం యెక్కువగావుంది. ఆమె వుద్దేశంప్రకారం, యిష్టప్రకారం అతడు చేయవలసిందే! అలా అతడు నసిగిపోయాడంటే కొంప మునిగిందన్నమాటే! అక్కడికీ చేతిలోని ముద్దను యేలాగో మ్రింగి, లలితకేసి ప్రాధేయపూర్వకంగా చూస్తూ "మా పెద్దమ్మ పెంచిన ప్రేమకొద్దీ తనకు తాను వచ్చివుంటానని నోరారా అన్నప్పుడు వద్దని ఎలా చెప్పగలను చెప్పు? ఏదో. రెండు రోజులు. కళ్ళు మూసుకుంటేయిట్టే జరిగిపోతాయ్"-అన్నాడు ధర్మారాయుడు.

"అంటే యింతకీ మీరు..."—లలిత

(59-వ పేజి చూడుడు)

ఎప్పుడూ ఇంతే—33 శంకర్.



# బంధు ప్రేమ

(15 వ పేజీ తరువాయి)

విసుగ్గా భర్తకేసి చూసింది.

"ఔను... ఔను... అదేది ఒక్క మాట! ఏదో కల్పించుకొని కాలక్షేపం చెయ్యమని"

"అదేదో విలువకాదంటున్నా... అసలా విషయం మన కుటుంబం యొక్కదానికి విలువలేదు"... లలిత కచ్చితంగా చెప్పేసింది.

"నువ్వింత మూర్ఖంగా మాట్లాడితే నేనేం చేయగలిగి ఉంది? నేను భార్యాదాసుడనయ్యానని పెద్దమ్మ పిల్లలూ అనుకుంటారు. నన్ను మా వాళ్ళంతా భార్యాదాసుడిగా జమ చేసారు. నా మాటవిని..." ధర్మారాయుడు నమ్రంగా యింకా యేమిటో చెప్పబోయాడు. కానీ లలిత వ్యంగ్యంతో: "ఎవరేమనుకొన్నా నాకు బాధలేదు. వాళ్ళు గనక — మన కుటుంబం యొక్కదానికి మీ రంగీకరించితే నే చెప్పినంత వాళ్ళేనని"— ఆడవాళ్ళ అస్త్రం ప్రయోగించి, ధర్మారాయుడ్ని లొంగ తీసేసుకుంది. ఇప్పుడు పెరుగు అన్నం ముద్ద నోట్లో పెట్టుకున్న ధర్మారాయుడు నిజంగా తిరిగి నిర్ఘాంతపోయాడు! తన అర్ధాంగి నమ్రంగా మాటాడకుండా అంత వొట్టి పెడితే తానేం చేయగలడు?

"అది కాదు"— ధర్మారాయుడు దీనంగా భార్యకేసి చూసి, తిరిగి యేమిటో చెప్పబోయాడు కానీ యధా ధోరణిలో లలిత "నేను నా వంటం మీ కిష్టమయితే— మీ యిష్ట ప్రకారం వాళ్ళను కుటుంబం యొక్కించుకోండి"— అనటంతో తగ్గిపోయాడు.

"అంత వొట్టెందుకూ? పోనీ నీ యిష్ట ప్రకారం కానీ..." భారంగా నిట్టూర్పుతూ అన్నాడు ధర్మారాయుడు.

"చిత్తం..." లలిత తమాషాగా నవ్వింది. ఇప్పటికామె ముఖంలో సంతోషం కనిపించింది.

ధర్మారాయుడు గెంజు ముద్దలో పెరుగూ అన్నం పూర్తిచేసి మంచి తీర్థం త్రాగి అన్నాడు "నువ్వనేది అంటే అంత తీసి కట్టుగా మాట్లాడుతున్నావే కానీ ఆవిడ మన కుటుంబం ఎక్కడిదో — ఎక్కడానికి విలువ లేదని నోరారా చెప్పగలవా? మా పెద్దమ్మ... పార్వతీదేవితో సమానం కదా—" అని.

"అసలు నోరారా చెప్పటానికి... మనం యింట్లో వుంటేకదా..." లలిత ముసి, ముసి నవ్వు. ధర్మారాయుణ్ని మరోమారు నిర్ఘాంత పరచింది. అతడు అర్థంకాని అయోమయస్థితిలో భార్యకేసి చూశాడు.

"నేమీ పెద్దమ్మగారి బారినుంచి తప్పించుకోటాని కెంత క్రితమే పథకం సిద్ధం చేసికొని వున్నాగలెండి... మీకు మీ నోటి గుమాస్తా రంగారావు వాళ్ళ చెల్లెలు పెళ్ళి సందర్భంలో శుభలేఖ యిస్తూ, ప్రత్యేకించి చెప్పాడు జ్ఞాపకం వుందా?"

"అవును! పెళ్ళికముందు పూటకు నచ్చిన సంపన్నుల్ని అక్కడ కొంత మంచి చెడ్డా చూస్తున్నాడు కూడా కని ఆ వారాలు వాళ్ళ యింట్లో వాడుకున్న యేలాగూ వుంటాయ్" అన్నాడు చెల్లెలు పెళ్ళి సందర్భంలో రంగారావు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ధర్మారాయుడు.

"ఆ... అంతేకాదు... తెల్లవారే కవి వారం అనగా పెళ్ళి శుక్రవారం రాత్రికి అంటే రేపు రాత్రికే మనం అక్కడికి చెక్కేయొచ్చు. ఎంతైనా వూళ్ళోనే కదా... కానీ వారం ప్రొద్దుట బండికి దిగిన ఆవిడ మన యింటి గుమ్మక్కున్న తాళాన్ని నానీ కెక్కగా మనకుండా ఆవిడే యే ముడిరా యొక్కసుంది. మనం ఆదివారం మధ్యాహ్నం కాని యేలాగా రాం కనుక మరి బాధలేదు" లలిత తమాషాగా నవ్వింది.

"మ్చ్... ఈ వూళ్ళో నేనిన్ని గంటలుండి నేను పెళ్ళి అన్న సంగతి వాళ్ళకు తెలుస్తే "ఛీ. మీరు చెంబూ నీళ్ళతో లేచిపోయిన్న" ధర్మారాయుడు బాధగా అన్నాడు!

"అబ్బ! ఆ గొడవంతా మీ కెందుకండీ. నే మనయింటావిడతో, మంచీ చెడ్డా చెప్పి పగానా ఉంటాగా! మనం వూళ్ళోనే పెళ్ళికెళ్ళిన సంగతి తెలియకుండా చేసే పూచీ నాది సరా"

"ఎలాగయినా నువ్వు అసాధ్యురాలవ్, నా మాటవిని" ధర్మారాయుడు చేయి కడుక్కోటానికి దొడ్లోకి నడుస్తూ తిరిగి ప్రాధేయపూర్వకంగా యేమిటో చెప్పబోయాడు. కానీ లలిత నిర్లక్ష్యంగా "మీకేం తెలియదు. వూరుకోండి! ప్రేమ వున్నట్లుగా యీ బంధువులు బయలుదేరి, సందు దొరికిన చోటల్లా తిష్ట వేస్తుంటారు. ఆలా నన్ను తగిన విధంగా బుద్ధి చెప్పనివ్వండి" - అంటూ లేచె -

ధర్మారాయుడు నోరు తెరవలేకపోయాడు. ఆ మర్నాటి మధ్యాహ్నం.

* * *

లలిత యింటి యజమానురాలు సుందరమ్మగారితో పిచ్చాపాటి చెబుతూ, మాటల మధ్యలో: "సుందరమ్మ పిన్నిగారూ! నాకు మీరొక్క సహాయం చేసి పెట్టాలి"—అంది. ఆవిడకు నలభై సంవత్సరాల




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతానమును కలుగజేయును. అన్నిషాపుల్లో దొరకును. సీసా 2-8-0

కృష్ణా లేబరేటరీ బెజవాడ


మీ అడ్రస్
రబ్బరుస్టాంపు
Rs. 2—8—0

విజయ్ ట్రేడర్సు, గుంతకల్లు.

వీహా ఆనందానికి
మరపురాని సువాసనలుగల 4 గజాల మంచి సెంట్లు రూ 12 లకు రూ. 6 లకే వి. పి. పోస్టు ఖర్చు లుకలిసంగా, భారత్ సెంటు ఇండస్ట్రీస్ ఏలూరు, ఆంధ్రా వారు ప్రచారానికి పంపుతున్నారు.

RATNAMS 'N'-OIL.
అంగనరములు బలహీనత చెంది, చిన్నదనమో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్ధంటుగుణమునకు రూ. 25-0-0 లు

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) ములక పేటబిల్డింగ్స్, అజంపురా మార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) A.P.



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాప్తునుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము. తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


# బంధుప్రేమ

పెరుగుతూ వుంటాయి. ప్రతీ సందర్భంలోనూ లలిత సహాయం వాంఛించే సుందరమ్మ గారు: "నేనా! మీకా? ఏ విధంగా సహాయం చెయ్యగలను"– అని అడిగింది

అప్పుడు లలిత నవ్వుతూ అంది: "రేపు శనివారం వుదయం మా యింటికి బంధుప్రేమ ఒలకబోస్తూ తిష్ఠ వేయటానికి బంధువులు రాబోతున్నారు. వాళ్ళు మా వారికి కావలసినవాళ్ళు కూడా లెండి"

"అయితే రేపటినుంచి మీ యింట్లో పిండివంటలకు లోటులేదన్నమాట..."— సుందరమ్మగారు నవ్వింది.

"ఆ సంగతి అలా వుంచి. ముందు నే చెప్పేది వినండి! వాళ్ళంటే మా వారికి అభిమానం, ప్రేమా వున్నాయ్! వాళ్ళకేదో ముట్టచెప్పాలని యీ మధ్య వుద్దేశం కూడా! అయితే— వాళ్ళు మా యింటికి రావటం – నాలుగు రోజులు తిష్ఠ వేయటం నాకిష్టం లేదు."

"బాగు బాగు" సుందరమ్మగారు ఉత్సాహంగా తిరిగి నవ్వింది. ఆవిడకిటువంటి విషయాలంటే మహా సరదా!

"అందుకోసమని నేనో తమాషా ఎత్తు వేశాను. నా ఎత్తుతో బంధుప్రేమ కనపరిచే ఆ బంధువులు తిరిగి మన ముఖం చూడరు. ...దీనికే మీ సహకారం నాకు కావాలి."

"నేనేం చేయాలో చెప్పండి."

"రేపు శనివారమేగా! రేపుదయం బండి దిగి వాళ్ళు మనింటికి వస్తారు. ఇంటి చిరునామా వాళ్ళకు తెలుసులెండి మేం వూళ్ళో లేమని... ఎప్పుడు వస్తామో, తెలియదనీ మీరు చెప్పాలి"

"అయితే మీరు..."

"ఇంటికి తాళం వేసి – మా జాగ్రత్తలో మేం వుంటాం లెండి... వూళ్ళోనే వున్నా... ఆదివారం సాయంత్రం దాకా మేం మీ కళ్ళపడం... మాకు అవకాశం కూడా అలా కలిసివచ్చింది..."

ఈలా లలిత యేమిటో చెప్పగా—

"అబ్బ! ఎంత దొడ్డదానవమ్మా! సరే అలాగే చేదాం"—అంది సుందరమ్మగారు! ఇంతలో రవిశేఖర్ (బడిపంతులు) కాఫీకి రావటంవల్ల ఆ సంభాషణ ఆగిపోయింది!

ఈ మధ్య జరిగిన సంఘటనల వివరాలు మనకనవసరం. కాని జరిగిందిది. శనివారంపుదయం బండికి – రాఘవమ్మగారు తన సంతానంతో దిగుతుందని వూహించిన లలిత భర్త ధర్మారాయుడ్ని కీలుబొమ్మ చేసుకొని వోట్లనే బ్రహ్మాస్త్రాన్ని వుపయోగించి–


## జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు ఔషధము

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాతాదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.


| స్థలము | తేదీ | వేళ | అడ్రసు |
|---|---|---|---|
| కోలారు | 27 | ఉ॥ 9 నుండి 11 | మె॥ సత్యనారాయణ స్టోర్సు. స్పాగ్స్ రోడ్. |
| మదనపల్లి | 28 | డిటో | మె॥ హయగ్రీవ షాప్ |
| హిందుపూరు | 30 | డిటో | మె॥ కే. ఆర్. భాస్కరయ్య & సన్సు. కెమిస్ట్స్ & మర్చెంట్సు. |

### జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

హెడ్ ఆఫీసు : మైలాపూరు, మదరాసు-4.

బ్రాంచి ఆఫీసు : 289/9, సుల్తాన్ పేట, బెంగుళూరు.






Sole Agents for Circars and Rayalaseema

M/S ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్

పి. బి. నెం. 116—విజయవాడ-1. NVKR

శుక్రవారం రాత్రికే ధర్మ స్నేహితుడు రంగారావుగారింటికి- కొండమిదతో వెళ్ళి ఆ శుభ కార్యానంతరం-ఆదివారం సాయంకాలం నాలుగుగంటల వేళ.. వచ్చిన బంధువులు ఇక్కడే వుంటారని మురిసిపోతూ భర్తతో యింటికి తిరిగివచ్చింది. ఒక మూల ధర్మారాయుడు తను వాటాలో వున్న తీస్తూంటే- పనికట్టుకు యింటి యజమానురాలు సుందరమ్మగార్ని పిలిచి "ఎవరయినా వచ్చారా" అని రహస్యం చేసింది. "అవి? ఎవరూ రాలేదమ్మా"- అనగానే లలిత మనస్సు చివుక్కుమంది.

"బ్రతికించారు" అంటూ ధర్మారాయుడు గళ్లం తీశాడు.

"వాళ్ళకు నే బుద్ధి చెప్పలేకపోయాను"- అంటూ లలిత ఇంట్లో ప్రవేశించింది. సరిగ్గా అదే సమయానికి వాళ్ళ వీధిగుమ్మం ముందు మూడు రిక్షాలాగాయి! వాటిలోంచి-ఎవరి కోసమయితే ధర్మారాయుడు దంపతులు రెండు రోజులు యిల్లుగాచి కాలక్షేపం చేశారో వాళ్ళే గదా! అప్పుడే వచ్చిన కొనుడొంగు వాళ్ళు వచ్చారు. లలిత ముఖం ఎంతో వెలవెలబోయింది. ధర్మారాయుడు గాబరాతో "రా... పెద్దమ్మా...రండిరా"- అంటూ రాధమ్మగారినీ, వాళ్ళ పిల్లల్నీ లోపలకు ఆహ్వానించాడు. వీధిలో రిక్షాలు అలానే వుండగా రాధమ్మగారూ, పిల్లలూ ధర్మారాయుడిగారింట్లోకి ప్రవేశించారు! ఆవిడ చేతుల్లో ఏవో రెండు పొట్లాలున్నాయ్! పిల్లలు చాలా మందివున్నా-లలిత చెప్పే చేతుల్లో పెరుగుతున్న వాళ్ళ తాలూకల్ల ఆవిడ వెనకనే వాళ్ళు నిశ్శబ్దంగా వచ్చారు, నిల్చున్నారు! "నిన్న ఉదయం రాలేదేం పెద్దమ్మా"— ఏదో అన్నాడు ధర్మారాయుడు. "వాళ్ళు నా గుమ్మం ఎక్కడానికి వీలు లేదని వొట్టు పెట్టిన" లలిత ఇప్పుడేం అనుకున్నదో కానీ కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళు తెచ్చి ఇచ్చింది! కూర్చోటానికి చాపవేసి కూర్చోమంది.

"ఆ సత్యనారాయణగారు మమ్మల్ని వదిలితే కదా! నిన్న, ఈమధ్యాహ్నం కూడా వాళ్ళింట్లోనే మకాం. మీ పెదనాన్న ఉత్తరం వ్రాయబట్టి ఈ వేళ వదిలారు కాని.. లేకుంటే వదలనిస్తేనా రా?

...అమ్మ వాళ్ళను కళ్ళతో చూడక పోయినా...మిమ్మల్నయినా ..మీ ఇంట్లో ఈ కళ్ళతో మరోసారి చూసి, ఓ గ్రుక్కెడు మంచినీళ్ళయినా మీ యింట్లో త్రాగివెళ్ళక పోతే...నా మనస్సెలా తృప్తిపడుతుంది నాయన? ఎంతైనా కావలసినవాళ్ళం కదా! ఈ దినం అయినా బయలుదేరకుంటే ఆయన వుత్తరంలో వ్రాశారు. ఇప్పుడు మనతో గంటలకే హైదరాబాదు వెళ్ళే బండి వుందటగా! దానికే మేం వెళ్ళిపోతాం! మా రాయీ వాటికి టిక్కెట్టు కూడా పుచ్చుకొన్నాడు. మన నాన్నగారు ఇచ్చిన వాగ్దాన ప్రకారం వచ్చి మిమ్మల్ని దర్శించి-మీ యింట్లో చూసినందుకు చాలా సంతోషంగా వుంది. బంధుత్వం అంటే-దగ్గరగా వున్నా.. దూరంగా వున్నా ఒకళ్ళనొకళ్ళం చూసుకోటమే కదా. ఏమమ్మా లలితా! కొంచెం మంచినీళ్ళు ఇప్పిస్తావా! ఈ గోదావరి నీళ్ళు—తిరిగి ఎంతకాలానికి త్రాగుతామో..." రాధమ్మగారు నవ్వింది. ...లలిత నీళ్ళు తెచ్చియిస్తూంటే, "ఈ పూట కయినా వుండవా పెద్దమ్మా" అన్నాడు దిగులుగా, మారాం చేసే పసివాడి ధోరణిలో ధర్మారాయుడు. అది భోజనాలు చేయటానికి యేటూ కాని వేళ కూడా! "ఎలా వీలవుతుందిరా నాయనా! మరేం అనుకోకు... నే యెప్పుడూ నీ పెద్దమ్మనే..." అంది రాధమ్మగారు మంచినీళ్ళు త్రాగుతూ! పిల్లలు కూడా ఆప్యాయతతో నీళ్ళు త్రాగారు.

అనంతరం, రాధమ్మగారు, తన చేతులలో వున్న పొట్లాలలో ఒక పొట్లం విప్పి, కుంకుమ తనను బొట్టు పెట్టుకొని, లలిత ముఖానికూడా పెట్టి, ఆ రెండు పొట్లాలూ అందిస్తూ: "కోడలుపిల్లా! ఈ బీద అత్తయ్య నీకు పెద్ద బహుమానాలు యేమీ తీసుకురాలేకపోయిందమ్మా! మరేం అనుకోకు! ఆ పొట్లం పువ్వులు: ఇది కుంకుమను. మన స్త్రీలోకానికి కావలసినవి యివేకదా"-అంది. ఆ మాత్రానికే లలిత కళ్ళల్లో రెండు కన్నీళ్ళు నిలిచాయి. ఆమె జాలిగా రాధమ్మగారి కేసిచూసింది. ఇప్పుడా అనూహ్యకపు తలంపులు ఆమెలో ప్రవేశించాయి.

రిక్షాలవాళ్ళు బయటనుంచి బండికి టయిమయినట్టుగా కేకవేశారు.

"వచ్చేస్తున్నాం! నాయనా ధర్మారాయుడూ! ఈ పెద్దమ్మను కొంచెం జ్ఞాపకం వుంచుకో. అప్పుడప్పుడు వుత్తరాలు వ్రాస్తూండు. రండిరా పిల్లలూ! అంతా అన్నగార్కి వదినలకూ చెప్పి రిక్షాలు ఎక్కండి"—రాధమ్మగారి ఈ మాట అనంతరంగా —పిల్లలు వాళ్ళతో చెప్పి రిక్షాల దగ్గరకువచ్చి ఎక్కారు!

రాధమ్మగారుకూడా "వస్తానురా"— అని బయటకు వెళ్ళబోతూంటే, "ఓ మాట ఆగండి"—అంటూ లలిత వడిగా గదిలోకి వెళ్ళి తన పెట్టె తెరచి—పట్టుచీర, రవికెలగుడ్డలతో, తిరిగి అక్కడికి వచ్చింది. రాధమ్మగారి ముఖాన కుంకుమవుంచి—అది యివ్వబోయింది!

ధర్మారాయుడు, భార్యలో యేర్పడిన మార్పుకు నిర్ఘాంత పోతూంటే—


రాధమ్మగారు మురిసి, మురిసి నవ్వుతూ: "పిచ్చిపిల్లా! ఇప్పుడు నే వీటికోసం వచ్చాననుకుంటే! నాకు యిప్పటికిది చాలు. నీకడుపున కాయ కాసినాక...నువ్వు యివ్వవచ్చు...మంచిచీర పెట్టిపెట్టి వినూత్న చేస్తాను"— అంటూ రిక్షాదగ్గరకు, రవికెల గుడ్డతో వచ్చి యెక్కేసింది! ఆవిడ వెనకే దంపతులూ వీధిలోకి వచ్చారు.

"చీర తీసుకో పెద్దమ్మా"...అని ధర్మారాయుడు దీనంగా అనబోయాడు!

"అయ్యో! నీకూ మతి పోయిందేమిట్రా! ఇప్పుడేమీ వద్దు...లలితా! మరి వుంటాను....." — ఇలా రాధమ్మగారంటూండగానే—రిక్షాలు కదిలాయి...

సందు మలుపుదాకా, రిక్షాలను చూసిన ధర్మారాయుడు, అవి మాయ మవటంతో నిట్టూరుస్తూ యింట్లో ప్రవేశించబోయాడు. లలిత వీధిగుమ్మంలో నిల్చుని వుంది. ఆమె చేతుల్లో కొత్త చీర యింకా! ఆమె కళ్ళు యింకా చెమర్చుతున్నాయ్! ఆమె కేసిచూసిన ధర్మారాయుడికది ఆనందం కలిగించింది!

★

సుఖజీవిత సేవ

భారతి "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల పాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలను పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.